12 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 219 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## జయంతి వేడుకల్లో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

- ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 11:**
జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఆదివారం వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల

## సమ్మక్క సారలమ్మ జాతర

# తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

- ప్రపంచానికి జాతరను పరిచయం చేస్తాం.
- జాతర కోసం 251 కోట్లు వేచిస్తున్నాం.
- 15 కల్లా జాతర పనులు పూర్తి
- మేడారం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.



**ములుగు జిల్లా వెలుతురు జనవరి 11:**
సమ్మక్క సారలమ్మ జాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాదు ఈ వేడుక తెలంగాణ గుండె చప్పుడు ఆత్మ గౌరవ ప్రతీక అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మేడారంలో జాతర పనులను మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జాతర ఏర్పాట్ల పై సమీక్షించి తదుపరి మీడియా తో మాట్లాడారు. ఆతరువాత అమ్మవారులను దర్శించుకున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పేలా శాశ్వత నిర్మాణాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు జరుగుతున్నాయని తెలిపారు. ఈ జాతర ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 251 కోట్లు ఖర్చు చేస్తుందని ఇందులో జాతర నిర్వహణ కోసం 150 కోట్లు శాశ్వతంగా గుడి నిర్మాణ పనులకు గాను 101 కోట్లు విచ్చిస్తున్నట్టు వివరించారు. నిధుల ఖర్చు చేయాల్సిన పనులు అన్ని విషయాలను మేడారంలో సమీక్షించి ఇక్కడికి ఇక్కడే నిర్ణయాలు చేసినట్టు డిప్యూటీ సీఎం మీడియాకు వివరించారు. రెండు రోజుల్లో పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటికీ జాతర పనులు సగటున 85శాతం పూర్తి చేశారు. మిగిలిన పనులు 15వ తేదీ వరకు పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





## నిజామాబాద్ ప్రగతి పథంలో

# మరో ముందడుగు

- రూ.60 కోట్లతో 33/11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన
- టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాదు వెలుతురు జనవరి 11:**
నిజామాబాద్ నగర అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ మరో కీలక ముందడుగు వేసింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 33/11 కె.వి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

## మేడారం పునర్ నిర్మాణం..

### సీతక్క సంకల్ప బలం, ప్రభుత్వ తోడ్పాటు ఫలితం



**మేడారం వెలుతురు జనవరి 11:**
ఒకప్పుడు అడవుల్లో దాగి ఉన్న ఓ ఆదివాసీ జాతర మేడారం ఈ రోజు ప్రపంచం చూసే మహా ఆధ్యాత్మిక సాంస్కృతిక ఉత్సవంగా మారింది . ఈ మార్పు యాదృచ్ఛికం కాదు. ఇది మంత్రి సీతక్క సంకల్పానికి, తెలంగాణ ప్రభుత్వ అంకితభావానికి సజీవ సాక్షం. ప్రతి రెండేళ్లకోసారి కోట్లాది భక్తులు వచ్చే మేడారం, గతంలో మౌలిక సదుపాయాల లేమితో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. రోడ్లు లేవు, నీరు లేదు, పారిశుధ్యం లేదు, వైద్యం లేదూ కానీ ఈసారి దృశ్యం పూర్తిగా మారిపోయింది. దీని వెనక తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు, రాష్ట్ర మంత్రి సీతక్క సంకల్పం ఉంది. దీంతో మేడారం పునర్నిర్మాణం ఒక సంస్కృతి పునరుజ్జీవనం గా నిలుస్తోంది. మేడారం అనేది ఒక జాతర మాత్రమే కాదు. అది ఆదివాసీ జీవన విధానానికి ప్రతీక, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతిరూపం. అలాంటి మహోన్నత సంప్రదాయానికి గతంలో నిర్లక్ష్యం వెంటాడింది. ఈ పరిస్థితుల్లో మేడారాన్ని మళ్లీ

## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చెస్తే

# సహించేది లేదు

- అణాపైసాతో సహా వసూలు చేస్తాం
- ధరణి లోని లొసుగులతో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదు
- రాష్ట్రవ్యాప్తంగా ఆడిటింగ్ నిర్వహిస్తాం
- భూభారతి పోర్టల్ లో అక్రమాలకు కళ్లెం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 11 :**
ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన



మంత్రి పొంగులేటి రాష్ట్రంలోని జనగాం తదితర ప్రాంతాల్లో బయటపడిన స్టాంప్ డ్యూటీ సొమ్ము చెల్లింపుల్లో అక్రమాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల లావాదేవీలపై ఆడిట్ నిర్వహించగా మొత్తం 52 లక్షల లావాదేవీలలో 4,800 లోపాలు గుర్తించామని తెలిపారు. వీటిలో దాదాపు 3000 లోపాలు రంగారెడ్డి ,యాదాద్రి జిల్లాల్లో ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన మొత్తాన్ని తప్పకుండా రికవరీ చేస్తామని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇటీవల నిర్వహించిన ఆడిటింగ్. లో భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలాన్ సొమ్మును పక్కదారి



## తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం కాదు... అసలు ఫైట్ మాతోనే

- తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తి కాదన్న కేటీఆర్
- అసలు రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యేనని ఉద్ఘాటన
- కాంగ్రెస్ 24 నెలల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కేవలం గాలివాటమేనని వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కడతారని ధీమా

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్... తెలంగాణతో న్యాయపోరాటానికి ఏపీ సిద్ధం

- పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో తెలంగాణ పిటిషన్
- రేపు విచారణ నేపథ్యంలో న్యాయ బృందంతో మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష
- వృథగా పోయే గోదావరి నీటిని వాడుకోవడమే లక్ష్యమని ఏపీ వాదన
- ఇది ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధమంటూ తెలంగాణ తీవ్ర అభ్యంతరం
- అన్ని అనుమతుల తర్వాతే ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేసిన ఏపీ

**అమరావతి వెలుతురు జనవరి 11:**
పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం (జనవరి 12న) విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని,



ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని

## పవనన్న తపన

# అద్భుతం

- డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు
- జపనీస్ కత్తిసాము 'కెంజుట్సు'లో పవన్ అధికారిక ప్రవేశం
- ఎంత ఎదిగినా నేర్చుకోవాలనే పవన్ తపన స్ఫూర్తిదాయకమన్న లోకేశ్
- పవన్ కల్యాణ్ నేటి తరానికి ఆదర్శమని కొనియాడిన మంత్రి






## నేడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

- విజన్ 2047, ఆదాయార్జన మార్గాలపై కీలక సమీక్ష
- రెవెన్యూ శాఖ సేవలు, ఆస్తుల భద్రతపై అధికారులకు దిశానిర్దేశం
- వర్చువల్‌గా హాజరుకానున్న జిల్లా కలెక్టర్లు
- సమావేశం అనంతరం సంక్రాంతికి నారావారిపల్లెకు సీఎం

**అమరావతి వెలుతురు జనవరి 11:**
రాష్ట్ర పాలన, ప్రభుత్వ లక్ష్యాల అమలును వేగవంతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా

# నేడు మంత్రులు, శాఖల కార్యదర్శులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

సోమవారం మంత్రులు, శాఖల కార్యదర్శులతో ఆయన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు కూడా వర్చువల్ విధానంలో హాజరు కానున్నారు. సమావేశం ప్రారంభంలో, రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ), 2047 విజన్‌లోని 10 సూత్రాలపై అధికారులు ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. అనంతరం ఆదాయార్జన మార్గాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల పురోగతి, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణ, ఫైళ్ల పరిష్కారం, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి కీలక అంశాలపై సీఎం సమీక్ష జరుపుతారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ పనితీరుపై ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించనున్నారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, భూముల సర్వే, రిజిస్ట్రేషన్ సేవలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రజల ఆస్తులకు పటిష్ఠ భద్రత కల్పించే విధానంపైనా చర్చిస్తారు. వీటితో పాటు కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' పథకంపై కూడా సమీక్షించనున్నారు. సమావేశం ముగిసిన అనంతరం, సాయంత్రం సీఎం చంద్రబాబు సంక్రాంతి పండుగ కోసం తన స్వగ్రామం నారావారిపల్లెకు బయలుదేరి వెళతారు.

## జయంతి వేడుకల్లో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ

శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో వడ్డెర జాతిపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా మొదలైన సంఘర్షణను సాయుధ పోరాటంగా మలిచిన కీలక పాత్ర ఓబన్నదేనని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటంలో వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఇలాంటి వీరయోధుల జయంతులను ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి పోరాట గాథలను నేటి తరాలకు పరిచయం చేయడంలో ఇవి కీలకమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి రాజలింగు, వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రగతి పథంలో మరో ముందడుగు

మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి డివిజన్‌కు కోటి రూపాయల చొప్పున నిధులు కేటాయించి నిజామాబాద్ నగర రూపురేఖలను పూర్తిగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 33/11 కె.వి సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా నిజామాబాద్ పట్టణంలో లో వోల్టేజ్ సమస్యలు పూర్తిగా తొలగి, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఇది వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజామాబాద్ నగరానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందని చెప్పారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చెస్తే సహించేది లేదు

పట్టిన విషయాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకొని కొందరు అక్రమాలకు పాల్పడిన ఘటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌లో ఆడిటింగ్ విధానం లేకపోవడమే ఇలాంటి అక్రమాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి, లోతైన విచారణ జరిపించి బాధ్యులెవరో తేల్చి చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. ఈ అక్రమాల్లో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందా లేదా అన్న అంశంపై కూడా లోతైన విచారణ జరపాలని, ఎవరైనా తప్పు చేసినట్టు తేలితే ఎంత పెద్దవారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి తేల్చిచెప్పారు. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన నాటి నుంచి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అన్ని లావాదేవీలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఆడిటింగ్ నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ప్రభుత్వానికి రావలసిన ఒక్క పైసా సొమ్ము దుర్వినియోగం చేసినా సహించేది లేదని స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రజల సొమ్ముతో ఆడుకున్న వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటి అక్రమాలకు ఇకపై తావు ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

## పవనన్న తపన అద్భుతం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అరుదైన ఘనత సాధించడంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో పవన్ అధికారికంగా ప్రవేశం పొందారని, ఈ సందర్భంగా ఆయనకు మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. "పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందిన పవనన్న జిజ్ఞాస అద్భుతం. తెలుగు వారి అభిమాన కథనాయకుడై సినీ రంగంలో బహుముఖ ప్రతిభతో పవర్ స్టార్ గా ఎదిగారు. రాజకీయాల్లో ప్రజాభిమానం సంపాదించారు. సినిమాల్లో ప్రవేశించక ముందే మార్షల్ ఆర్ట్స్‌లో నిష్ణాతులయ్యారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఎంత విజ్ఞానం సంపాదించినా ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తి" అని కొనియాడారు.

## తెలంగాణలో కాంగ్రెస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయం కాదు... అసలు ఫైట్ మాతోనే

తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదివారం నాడు ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర

# తెలంగాణ ఆత్మ గౌరవ ప్రతీక

మల్లు ఆదేశించారు. జాతర సందర్భంగా అవసరమైన నిధులు విడుదల చేశాం, పూర్తి చేసిన పనులకు 24గంటల్లో బిల్లులు మంజూరు చేస్తున్నామని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గతం లో జాతర నిర్వహణకు 75 కోట్లు, 100 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 251 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ప్రధానంగా ఆరోగ్య, విద్యుత్, పంచాయతీ శాఖ అధికారులు జాతర పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని వీరితో పాటు యావత్ శాఖల సిబ్బంది అధికారులు జాతర ను సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

మేడారం జాతర పనులపై ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష.

మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మేడారం జాతర పనుల పురోగతిపై ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడారంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తొలుత జాతర పనుల వివరాలను మంత్రులకు వివరించారు. దాదాపు పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ఈ నెల 15వ తేదీలోపు పూర్తిచేస్తామని ఆయన వెల్లడించారు. ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన కొన్ని పనులు స్వల్పంగా మిగిలి ఉన్నప్పటికీ, నిత్యం భక్తుల రద్దీ దృష్ట్యా కొంత ఆలస్యం అయినా నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. మేడారం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మేడారం ప్రాంతాన్ని పూర్తిగా కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు కలెక్టర్ తెలిపారు. కోర్ ఏరియాలో కేవలం దేవాలయ ప్రాంతం మాత్రమే ఉండేలా రూపకల్పన చేశామని చెప్పారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం సుమారు 32 వేల చదరపు అడుగులు ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు పెంచినట్లు వివరించారు. గతంలో ఒకేసారి సుమారు 3 వేల మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉండగా, ఈసారి ఒకేసారి 8 వేల మంది భక్తులు దర్శనం చేసుకునేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు తెలిపారు. మేడారం జాతర లైవ్ కవరేజ్‌కు అనుకూలంగా నాలుగు మీడియా వాచ్ టవర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గద్దెల ప్రాకారాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందిస్తూ మొత్తం 8 గేట్లను నిర్మించామని, ప్రాకార గోడలపై ఆదివాసీ జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక శిల్పాలను చెక్కినట్లు కలెక్టర్ సమీక్ష సమావేశంలో వివరించారు. జాతర ఏర్పాట్లన్నీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులతో పనుల పురోగతిని విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ శాఖ పనులను నిర్దిష్ట గడువులోగా అన్ని పనులు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతర క్యూ లైన్లకు సంబంధించిన పనుల పురోగతిని ఈఈ పంచాయతీ రాజ్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రెండు క్యూ లైన్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రాకారం మరియు క్యూ లైన్ మధ్య సుమారు 12 అడుగుల లోతు వ్యత్యాసం ఉన్న ప్రాంతాలను మట్టితో నింపి ఈ నెల 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. క్యూ లైన్‌ల కోసం మొత్తం 1,086 రైలింగ్ ఫ్యాబ్రికేషన్ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. దేవాలయ పరిసరాల్లో ల్యాండ్‌స్కేపింగ్ పనులపై జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ వివరణ ఇచ్చారు. ఆలయం వెనుక భాగంలో ఒక భాగం పనులు పూర్తయ్యాయని, మరో ప్రాంతంలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు మంత్రికి వివరించారు. రెండు సబ్ స్టేషన్ల నుంచి మేడారానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని, షార్ట్ సర్క్యూట్‌లు, విద్యుత్ చోరీలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య పనులపై డీపీఓ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, కుంభమేళాను ఉదాహరణగా తీసుకుని అక్కడ అమలు చేసిన ఉత్తమ విధానాలను మేడారంలోనూ అనుసరించాలని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు. రవాణా ఏర్పాట్లపై ఆర్టీసీ డీఎం వివరాలు అందజేశారు. జాతర కోసం మొత్తం 3,600 బస్సులను 51 పాయింట్ల నుంచి నడుపుతున్నామని తెలిపారు. గత జాతరలో సుమారు 16 లక్షల మంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా, ఈ ఏడాది దాదాపు 20 లక్షల మంది భక్తులు బస్సుల్లో జాతరకు రానున్నట్లు అంచనా వేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యంపై ములుగు జిల్లా డీఎంహెచ్‌వో శాఖ పనులను వివరించారు. గద్దెల సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, అలాగే 30 పెరిఫెరల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనంగా '108' అంబులెన్స్ 30 అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, 24ఇ7 స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సుదీర్ రామ్‌నాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. జాతర విధులకు మొత్తం 13 వేల మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేశామని, నేర నియంత్రణ కోసం పొరుగు జిల్లాల నుంచి ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు చెప్పారు. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకునేలా ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. దేవాలయ లైటింగ్‌కు సంబంధించి, టీటీడీలో పని చేసిన అనుభవం కలిగిన ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. లైటింగ్ ప్రోటోటైప్‌ను మంత్రులకు ప్రదర్శించగా, లైటింగ్ పూర్తిగా ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ఉండాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారానికి ఈ రోజు ప్రతి గంటకు సగటున వెయ్యి వాహనాలు చేరుకున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వాహనాల రాక మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ రోజు దాదాపు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని వెల్లడించారు. మేడారం జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో ప్రజల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తొక్కిసలాట వంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు.

క్రౌడ్ కంట్రోల్‌కు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు తమ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతరను కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. జాతరకు సంబంధించిన నిధులు, అవసరమైన సామగ్రి అన్నింటినీ తక్షణమే మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జాతర పర్యవేక్షణ కోసం రూ.150 కోట్లను విడుదల చేశామని, ఇందులో దేవాలయానికి మాత్రమే రూ.101 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మేడారం పునర్ నిర్మాణం..



దాని అసలు గౌరవంతో నిలబెట్టే బాధ్యతను మంత్రి సీతక్క తన భుజాలపై వేసుకున్నారు. సీతక్కకు మేడారం పరిపాలనా కార్యక్రమం కాదు. అది తన సొంత సంస్కృతి. ఆమె దృష్టిలో మేడారం అభివృద్ధి అంటే కాంక్రీట్ రోడ్లు, హోర్డింగ్‌లు కాదు. అది ఆదివాసీ విశ్వాసానికి, అడవికి, సంప్రదాయానికి రక్షణ. ఈ భావనతోనే ఆమె మేడారం ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇంతకుముందు జాతర ఏర్పాట్లు ఫైళ్ళలో, సమావేశ గదుల్లో జరిగేవి. మంత్రి సీతక్క వచ్చాక, పూజారులు, ఆదివాసీ పెద్దలు, అధికారులు, పోలీస్ వ్యవస్థ..అందరినీ ఒప్పించి ఒకే వేదికపైకి తెచ్చిన సీతక్క ఎంతో నేర్పుతో ఓర్పుతో సమన్వయం చేసి మేడారానికి కొత్త దిశ తీసుకొచ్చారు. ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి చరిత్రలో కనీ విని ఎరగని రీతిలో రూ.260 కోట్ల నిధులను మంజూరు చేయించి.. మేడారం పునర్ నిర్మాణ పనులను ఒక యజ్ఞంలా పూర్తి చేస్తున్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, ఇతర మంత్రుల తోడ్పాటు, అధికార యాంత్రాంగం సహకారంతో రికార్డు సమయంలో పనులు పూర్తి చేయిస్తున్నారు. అదేవిధంగా పరిశుభ్రత, నీరు, వైద్య సదుపాయాలు, రవాణా వంటి అంశాలను జాతర తాత్కాలిక అవసరాలుగా కాకుండా శాశ్వత మౌలిక సదుపాయాలుగా రూపకల్పన చేశారు. మేడారం అస్థిత్వాన్ని కాపాడుతూ..పరిసర అడవిని రక్షిస్తూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, ప్రకృతితో సహజీవనం చేసే జాతరగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. సమ్మక్కఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ సారలమ్మ దర్శనానికి వచ్చే మార్గాల్లో, ఆలయ పరిసరాల్లో, ప్రకారాలపై ఆదివాసీ చరిత్ర, త్యాగాలు, గుర్తులు ఆదివాసీ జన జీవితాన్ని ప్రతిబింప చేస్తున్నాయి. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ ఆధ్యాత్మిక వారసత్వంగా మేడారం నిలుస్తూ తెలంగాణకు గర్వకారణంగా మారుతోంది. రాజకీయ నేతలు జాతరకు వస్తారు. కానీ సీతక్క మేడారం నుంచి ఎదిగొచ్చిన నాయకురాలు. అందుకే మేడారం పునర్ నిర్మాణం కేవలం ఒక ప్రభుత్వ అభివృద్ధి పథకం గా కాకుండా.. ఒక సంస్కృతిక పునర్జన్మగా మారుతోంది. జాతరకు ఇంకా కొంత సమయం ఉన్నప్పటికీ, ఇప్పటికే మేడారం భక్తులతో కిటకిటలాడుతోంది. రోజూ లక్షలాది మంది భక్తులు తల్లులను దర్శించుకునేందుకు వస్తున్నారు. ఈ అపారమైన భక్తజన ప్రవాహానికి ఎక్కడా ఆటంకం కలగకుండా, ఎవరికీ అసౌకర్యం తలెత్తకుండా చూసేందుకు మంత్రి సీతక్క స్వయంగా మేడారంలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ, చిన్న లోపం కూడా తలెత్తకుండా ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. భక్తులు ప్రశాంతంగా, భయం లేకుండా తల్లులను దర్శించుకుని వెళ్ళేలా ఆమె తీసుకుంటున్న చొరవ, చూపిస్తున్న పట్టుదల అందరి మనసులను కదిలిస్తోంది. సీతక్క అంకితభావాన్ని చూసిన భక్తులు, స్థానికులు... మేడారం, మేడం ను వేరు చేసి చూడలేము అని చెప్పుకునే స్థాయికి ఆమె సేవ నిలుస్తోంది.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్... తెలంగాణతో న్యాయపోరాటానికి ఏపీ సిద్ధం

వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహామూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔఖు) అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు. "మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం" అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం డీపీఆర్ (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతవారం తేల్చిచెప్పారు. ఏపీ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల వాదనల మధ్య సుప్రీంకోర్టు విచారణ కీలకంగా మారింది.

## సీఎం సహాయ నిధి (CMRF) చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా అందజేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్





**నిజామాబాద్ వెలుతురు జనవరి 11:**
నిజామాబాద్ పట్టణంలో సీఎం సహాయ నిధి (CMRF) చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వైద్య ఖర్చులతో ఇబ్బందిపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరట కలిగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా అధికారిపై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్న టీజీవో కేంద్ర సంఘం.

**- రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్.**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 11:**
తెలంగాణ రాష్ట్రంలో బాధ్యతాయుతమైన విధుల్లో ఉన్న ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై ఇటీవల కొన్ని మీడియా సంస్థలు మరియు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలను తెలంగాణ గజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం (టీజీవో) తీవ్రంగా ఖండిస్తోంది. సదరు అధికారిణి యొక్క వ్యక్తిత్వాన్ని హననం చేసేలా, ఆమె గౌరవానికి మరియు పరువుకు భంగం కలిగించేలా ఉన్న ఈ కథనాలు అత్యంత దురదృష్టకరమని సంఘం పేర్కొంది. నిజానిజాలు నిర్ధారించుకోకుండా, కేవలం సంచలనం కోసం ఒక మహిళా అధికారిపై ఇటువంటి అసత్య ప్రచారాలు చేయడం అప్రజాస్వామికమని టీజీవో నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి సదరు అధికారి మనోధైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా, విధి నిర్వహణలో ఉన్న అధికారులందరిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వారు హెచ్చరించారు. ఇటువంటి తప్పుడు కథనాలను ప్రసారం చేసిన మీడియా సంస్థలు తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని సంఘం డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఏ ప్రయత్నాన్ని అయినా సహించేది లేదని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ భాగస్వామ్య సంఘాలతో చర్చించి నిరసనలు చేపడతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమిస్తాం

**- బీసీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరణలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు**



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 11:**
బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ లంతా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు సరికొత్త ఆనందాలు మీ జీవితాన్ని నింపాలని ప్రతి రోజు సంతోషంగా నవ్వులతో గడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను వాడుకుని వదిలేస్తున్నాయన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో

# బేటీ బచావో నినాదాలు, భూమిపై బాలికల గల్లంతు

**- డబుల్ ఇంజిన్ పాలనపై మధ్యప్రదేశ్ హైకోర్టు అభియోగ పత్రం**
**- తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, డా. రేఖ బోయలపల్లి**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 11:**
మధ్యప్రదేశ్ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం" వెనుక దాగి ఉన్న భయానక వాస్తవాన్ని బట్టబయలు చేశాయి. పదేళ్లకు పైగా మైనర్ బాలికలు గల్లంతవుతుంటే, ఈ రోజుకీ పోలీసులు వారు ఎక్కడున్నారు? అక్రమ రవాణాకు గురయ్యారా? వారిని కనుగొనేందుకు నిజమైన ప్రయత్నం ఏదైనా జరిగిందా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని దుస్థితి నెలకొంది. ఇది పరిపాలనా లోపం కాదు; రాష్ట్ర వైఫల్యం.
ఒకే ఏడాదిలో 228 మంది మైనర్ బాలికలు గల్లంతు కావడం, వాటిపై ప్రభుత్వం యాంత్రికంగా "రికవరీలు జరిగాయి" అని చెప్పుకోవడం. కానీ ఎన్ని స్వచ్ఛందంగా తిరిగివచ్చారు? ఎన్ని అక్రమ రవాణా నుంచి రక్షించబడ్డారు? ఎన్ని ఇంకా ఆచూకీ లేనివిగా ఉన్నాయి? .. అనే వివరాలు ఇవ్వకపోవడం బాలల రక్షణ కంటే గణాంకాల మేనేజ్‌మెంట్‌కే ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని స్పష్టం చేస్తోంది. పదేళ్లకు పైగా మిస్సింగ్‌గా ఉన్న బాలికల కేసులపై పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి ప్రత్యేక ఆదేశాలే లేవని హైకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేయడం, పాలన స్థానంలో నినాదాలు కూర్చున్నాయనే వాస్తవాన్ని నిర్ధారిస్తోంది.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వాలు గొప్పగా "బేటీ బచావో" అని ప్రచారం చేస్తుంటే, కోర్టులే మౌలిక ప్రశ్నలు వేయాల్సి వస్తోంది: బాలికలు ఎక్కడున్నారు? వారిని ఎవరు విఫలపరిచారు? బాధ్యత ఎవరిది? అక్రమ రవాణా బాధితురాలే ప్రభుత్వాన్ని కదిలించేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి వస్తే, అత్యంత బలహీనులను కాపాడాల్సిన సంస్థలు తమ బాధ్యతను పూర్తిగా వదిలేశాయని అర్థం.

### ఇదే డబుల్ ఇంజిన్ మోడల్ అసలు ముఖచిత్రం:

- కేంద్రంలో ఘన నినాదాలు
- రాష్ట్రస్థాయిలో నిర్లక్ష్యం
- పోలీసుల నిర్వీర్యత
- చివరికి న్యాయస్థానాల జోక్యం

మైనర్ బాలికలు సంవత్సరాల పాటు గల్లంతవుతుంటే, ప్రభుత్వం భుజాలు ఎత్తేస్తే ఎన్ని జాతీయవాద నినాదాలు, మత రాజకీయాలు, పీఆర్ ప్రచారాలు చేసినా పాలనలోని నైతిక పతనాన్ని దాచలేవు. పిల్లలను రక్షించడం ఐచ్ఛికం కాదు; అది ప్రతి ప్రభుత్వానికి కనీస రాజ్యాంగ బాధ్యత. ఈ ప్రమాణంలో చూస్తే, మోదీ పాలన మోడల్‌ను హైకోర్టే నేరుగా అభియోగపత్రంలో నిలబెట్టింది. మహిళలు నినాదాలు కాదు, సమాధానాలు, బాధ్యత, చర్యలు కోరుతున్నారు.




## ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రయాణికులను దోచుకోవడం బాధాకరం: జాజుల లింగం గౌడ్

**మిర్యాలగూడ వెలుతురు జనవరి 11:**
పండగ ఏదైనా ఆర్టీసీ వారు ప్రయాణికులను దోచుకోవడం అనేది సర్వసాధారణమైందని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ అన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ నుండి మిర్యాలగూడకు బస్సు చార్జీ 330 రూపాయలు ఉండేదని ఇప్పుడు ఏకంగా 120 రూపాయలు పెంచి 450 చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ చార్జీలు పెంచమని చెప్పిన ప్రభుత్వం ఈరోజు ఇంత పెద్ద ఎత్తున చార్జీలు పెంచి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు




## ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పైన నీతి మాలిన ప్రకటనలు చేస్తే సహించేది లేదు

**- ఖబర్దార్ అని హెచ్చరించిన ఎం బి కృష్ణ యాదవ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 11:**
హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం హెచ్చరిక ఇటీవల, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా లో ఐఏఎస్ అధికారుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కథనాలు రాయడం చాలా శోచనియ్యమని సభ్య సమాజానికి, సిగ్గుచేటని ఇలాంటి సంఘటన లు సమాజానికి మరియు ఉన్నత స్థాయి ఉద్యోగస్థులకు వారి వారి మనోభావాలకు తీవ్ర యిబ్బందులు కలుగుతాయి ఇటువంటి విషయంలో పత్రికలలో రాసేటప్పుడు చాలా ఆలోచించి, రాయాలని భవిష్యత్తులో ఇటువంటి వారికే, చట్ట పరంగా, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మరియు, మహిళా ఉద్యోగులనే టార్గెట్ చేసి కథనాలు రాస్తే ఇక ముందు సహించేది లేదని, ఎంతటి వారయిన కూడ వదిలిపెట్టేది లేదని హెచ్చరిస్తూ హైదరాబాద్ జిల్లా టీజీవోస్ ప్రెసిడెంట్ ఎం బి. కృష్ణ యాదవ్, సెక్రటరీ ఎం ఎ.అబ్దుల్ ఖాదర్ నాయకులు ఆశన్న, వి శ్రీరామ్, రమణ మరియు మహిళా ప్రతినిధులు ఎంజుల రెడ్డి, తదితరులు, ఒక పత్రికా ప్రకటన్లో తీవ్రంగా ఖండిస్తూ మహిళా ఉద్యోగులకు అన్ని వేళల మా సంఘం పూర్తి సహాయ సాకారం అందిస్తామని ఎవరు కూడ అధైర్య పడవద్దని, నాయకులు తెలిపారు.




ఖైరతాబాద్ నియోజకవర్గంలో జరగబోయే ముగ్గుల పోటీ కార్యక్రమానికి ఏర్పాట్లను పరిశీలించిన ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మామిడి నర్సింగ్ రావు, కృష్ణ, ఆనంద్, ప్రవీణ్,తదితరులు.

**హైదరాబాద్ వెలుతురు జనవరి 11:**



# విరామం లేని సేవ, కనిపించని త్యాగం, మౌన ఆరోగ్య పోరాటం

ఈ ప్రపంచంలో నిజంగా సెలవులే లేని వృత్తులు చాలా తక్కువ. అటువంటి అరుదైన, నిరంతర త్యాగంతో నడిచే వృత్తుల్లో అర్చకత్వం ఒకటి. ఇది ఉద్యోగం కాదు ఇది ఒక జీవన విధానం, ఒక తపస్సు.

అర్చకుడి రోజు గడియారంతో కాదు – దేవుడి కాలంతో మొదలవుతుంది. తెల్లవారుజామున లేచి ఇంట్లో కాలకృత్యాలు తీర్చుకొని, గుడికి చేరుకొని ముందుగా గర్భగుడిని ఊడ్చి, శుభ్రపరిచి, దీపాలు వెలిగించి, స్వామివారిని మేల్కొలిపి అర్చన ప్రారంభం. అక్కడినుంచి ఆగకుండా అభిషేకాలు, అలంకారాలు, మహానైవేద్యం, దర్శనాలు. సాధారణ రోజుల్లోనే ఇవన్నీ పూర్తయ్యేసరికి మధ్యాహ్నం 1 దాటిపోతుంది. ఇక విశేష ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాలు వస్తే నిద్ర ఎప్పుడు? భోజనం ఎప్పుడు? అన్న ప్రశ్నలకే సమాధానం ఉండదు. ధనుర్మాసం, కార్తీక మాసం అయితే ఆ సేవ మరింత కఠినంగా మారుతుంది. భక్తులు ఎడతెరిపి లేకుండా వస్తూనే ఉంటారు. అర్చకుడికి మాత్రం విశ్రాంతి అనే మాటే ఉండదు. ఒక అత్యవసర పరిస్థితిలో పక్క ఊరు వెళ్లాల్సి వస్తే ఫోన్ ఓపెన్ చేసి కనీసం 15 మందికి కాల్ చేయాల్సిందే. 14 మంది "కుదరదు" అన్నాక ఒక్కడు మాత్రమే "అన్నా నువ్వు వెళ్లిరా రేపు అర్చన నేను చూసుకుంటా" అని చెప్పినప్పుడు వచ్చే ఆనందం డబ్బుతో కొలవలేనిది. పెద్ద దేవాలయాల్లో ప్రత్యామ్నాయ అర్చకులు ఉండవచ్చు. కానీ చిన్న దేవాలయాల్లో, మధ్యస్థ దేవాలయాల్లో, ఒకే ఒక్క అర్చకుడు ఉన్న ఆలయాల్లో ఆ ఒంటరితనం, ఆ బాధ నిజంగా వర్ణనాతీతం. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాల్లో సెలవులు కూడా అధికారుల అనుమతుల మీదే. సేవ చేయాలన్న మనసు ఉన్నా స్వేచ్ఛ ఉండదు. ఎవరైనా ఫంక్షన్‌కు పిలిస్తే ఆనందం కాదు భయం ముహూర్తం వేళ గుడిలో అర్చనకి ఎవరు ఉంటారు?వెళ్లకపోతే ఏమనుకుంటారో ఇక మన ఇంటి శుభకార్యాలకు పిలవడం మానేస్తారేమో? ప్రత్యామ్నాయ అర్చకుడు దొరకక వెళ్లలేక వదిలేసిన పెళ్లిళ్లు, శుభకార్యాలు పదుల్లో కాదూ వందల్లో ఉంటాయి. వాడు అంతేలే పిలిచిన రాడు అనే నిస్తురాలే ఎక్కువ. మౌనముగా భరిస్తూ బాధ పడుతూ వుంటారు. ఇంకా హృదయాన్ని పిండేసే విషయం ఇంటిపేరు వాళ్లు, చిన్నప్పటి నుంచి తెలిసినవాళ్లు చనిపోతే



కూడా "వాడు ఒక్కడే గుడి చేసుకుంటున్నాడు" "కార్తీక మాసం" "ధనుర్మాసం" అని చెప్పి మొత్తం కార్యక్రమాలన్నీ అయిపోయాక పదో రోజు ఫోన్ చేసి "బాబు, రేపు తలస్నానం చేయి" అనే స్థితి. నిన్ను ఎత్తుకుని పెంచినవాడు చనిపోతే కనీసం ఆఖరి చూపు కూడా చూడలేకపోవడం అర్చకుడి జీవితంలో మాటల్లో చెప్పలేని బాధ. ఇంత సేవ చేస్తూనే ఎక్కువ సేపు గర్భగుడిలో ఉండడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు చాలా తీవ్రమైనవి కానీ అవి ఎవ్వరూ మాట్లాడరు.

– గాలి ప్రసరణ లేని గర్భగుడిలో ధూపం, దీపాలు, కర్పూరం పొగను రోజూ గంటల తరబడి పీల్చడం వల్ల తలనొప్పులు, మైకం, శ్వాసకోశ సమస్యలు, దీర్ఘకాలంలో ఆస్థమా

– దీపాల వేడి, మూసివేసిన గది వల్ల అధిక వేడి, డీహైడ్రేషన్, నీరసం, బీపీ సమస్యలు

– గంటల తరబడి నిలబడి ఉండటం, వంగి అభిషేకాలు చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి, స్పాండిలైటిస్

– తక్కువ వెలుతురు, పొగ వల్ల కళ్ల మంట, నీరు రావడం, చూపు మందగించడం

– టైమ్‌కు భోజనం లేక గ్యాస్ట్రిక్, అసిడిటీ, అల్సర్లు, జీర్ణకోశ వ్యాధులు

– నిద్రలేమి, కుటుంబానికి సమయం లేక మానసిక ఒత్తిడి, ఒంటరితనం

ఇవన్నిటికంటే అత్యంత దారుణమైన సమస్య ఒకటి ఉంది. ఒకసారి గుడిలో అడుగు పెట్టాక మధ్యలో ప్రకృతి పిలిచినా గర్భగుడిని వదిలి వెళ్లే వెసులుబాటు ఉండదు.

అందుకే చాలాసార్లు అవి ఆపేసుకుంటూ ఉండిపోతారు. దీని వల్ల తీవ్రమైన శరీర సంబంధ సమస్యలు వస్తాయి. ఒకవేళ పక్కకు వెళ్లి వచ్చినా మళ్లీ మళ్లీ స్నానాలు, తలస్నానాలు అవి తెచ్చే మరో రకమైన ఇబ్బందులు

ఈ అన్నిటికీ కారణం అవుతుందేమో అని చాలాసార్లు తినకుండా, తాగకుండా అలాగే ఉండిపోతారు.

పొద్దున్నే డ్యూటీ ఎక్కితే ఎప్పుడూ డ్యూటీ దిగే సమయం వస్తుందో అర్చకుడికే తెలియదు.

ఇన్ని కష్టాలు తెలిసినా అర్చకుడు గుడిని వదలడు. స్వామిని వదలడు. సేవను ఆపడు.

కనీసం సమాజం గౌరవం, మాటల మర్యాద, మానవీయ దృష్టి చూపితే అదే అతనికి పెద్ద ఆరోగ్యం.

అర్చకత్వం వృత్తి కాదు తరతరాల త్యాగం, నిరంతర సేవ, నిశ్శబ్ద జీవితం.

**– శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి కృపతో**

**ధర్మాధికారి శృంగేరీ జగద్గురు మహాసంస్థానం, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి క్షేత్రం వండల గ్రామం, మంచాల మండలం, రంగారెడ్డి జిల్లా**

**స్వామివారి ఆశీస్సులతో అందరికీ శుభములు కలగాలని ఆకాంక్ష**

## భారతదేశానికి బుర్కా వేసుకున్న మహిళను ప్రధాని చేయాలని కలగనే ముందు AIMIM పార్టీకి ఒక మహిళను అధ్యక్షురాలిగా చేయండి.

- AIMIM పార్టీ ఇప్పటివరకు ఎంతమంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యేలు లేదా ఎంపీలుగా టికెట్లు ఇచ్చింది?
- పార్టీలో నిజంగా నిర్ణయాలు తీసుకునే పదవుల్లో ఎంత మంది మహిళలు ఉన్నారు?
- మీ నినాదాలు జీరో మహిళా ప్రతినిధ్యాన్ని దాచలేవు.
- 2018లో బీజేపీ షహజాదీ సయీద్‌ను పాతబస్తీలో పోటీకి దించింది. ఆమెకు బెదిరింపులు వచ్చాయి, ఆమెను లక్ష్యంగా చేసుకున్నారు. ఇదే AIMIM యొక్క నిజమైన రూపం. ఈ రోజు ఆమె జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు.
- బీజేపీకి మైనారిటీ మోర్చా ఉంది, మహిళా నాయకులను



తయారు చేస్తుంది.

- AIMIM మాత్రం మాటలకే పరిమితం.
- ముస్లిం మహిళలు తమ హక్కుల కోసం మాట్లాడితే మజ్లిస్ నేతలు వారిని భయపెడతారు.
- ఒక జర్నలిస్ట్ ఓవైసీ ఇంటికి వెళ్తే, అక్కడి మహిళలకు భోజనం వడ్డించినందుకు కృతజ్ఞతలు చెప్పకూడదని, అది వారి "వ్యవస్థ"కి విరుద్ధమని చెబుతారు.
- మీ భయాన్ని మేము అర్థం చేసుకుంటున్నాం. ముస్లిం మహిళలు AIMIM ద్వంద్వ వైఖరిని గుర్తించారు. చాలామంది ముస్లిం మహిళలు గౌరవనీయ ప్రధాని నరేంద్ర మోదీ గారిని తమ అభ్యున్నతి కోసం పనిచేసే సోదరుడిగా భావిస్తున్నారు.
- నిజమైన మహిళా సాధికారత మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నిర్ణయాల వల్లే వచ్చింది.
- ట్రిపుల్ తలాక్ రద్దు
- ముస్లిం మహిళలకు చట్టపరమైన రక్షణ
- మహిళల పేర్ల మీదే సంక్షేమ పథకాలు
- మహిళల పేర్లపై బ్యాంక్ ఖాతాలు, గ్యాస్, ఇళ్లు, మరుగుదొడ్లు
- బీజేపీ మహిళలను మతం కోణంలో చూడకుండా శక్తివంతం చేస్తుంది.
- మరో వైపు అసదుద్దీన్ ఒవైసీ మాత్రం మహిళల సాధికారత గురించి మాట్లాడుతూనే వారిపై పార్టీ, ప్రజాజీవితం, ఇల్లు – ఇలా ప్రతిచోటా మహిళలపై ఆంక్షలు విధిస్తారు.
- బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి

హైదరాబాద్ వెలుతురు జనవరి 11:

## స్వాతంత్ర్య సమరంలో వడ్డే ఓబన్న చూపిన ధైర్య సాహసాలు నేటి యువతకు ఆదర్శం

**- వడ్డే ఓబన్న 219వ జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగాన్ని గుర్తు చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 11:**
దేశ స్వాతంత్ర్యశీ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు,రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 219వ జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగాన్ని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ గుర్తుచేసుకొని మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటుకు ముందే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు వడ్డే ఓబన్న. దేశం కోసం పోరాడిన తొలి స్వాతంత్ర్య



సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకలా నిలిచారు. ఆయన సాగించిన అలుపెరుగని పోరాటం నేటి యువ తరానికి స్ఫూర్తిదాయకం.బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు.

## ఇటీవల బస్సులో ప్రయాణం సమయంలో తన బ్యాగును మర్చిపోయిన వ్యక్తి కి బ్యాగు అందజేసిన పలివెల బస్సు డ్రైవర్ జన్నపాల స్వామి



**మునుగోడు వెలుతురు జనవరి 11:**
గుడిమల్కాపురం వాస్తవ్యులు ఇటీవల బస్సులో ప్రయాణం సమయంలో తన బ్యాగును మర్చిపోవడం జరిగింది. ఈ విషయాన్ని గమనించిన పలివెల బస్సు డ్రైవర్ జన్నపాల స్వామి బాధ్యతతో స్పందించి, ఆ బ్యాగును సురక్షితంగా యజమానికి అందజేశారు. డ్రైవర్ జన్నపాల స్వామి గారి నిజాయితీ, బాధ్యతాయుతమైన సేవాభావం అందరికీ ఆదర్శప్రాయమని స్థానికులు ప్రశంసిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచడమే కాకుండా, ప్రజాసేవలో ఉన్నవారి విలువను తెలియజేస్తాయి.

# తెలంగాణలో హిందూ దేవాలయాలకు రక్షణ కరువు

**- సఫిల్ గూడ కట్టమైసమ్మ దేవాలయ ఘటన దుండగుడ్ని కఠినంగా శిక్షించాలి**

**- హిందూ దేవాలయాలను, హిందువుల మనోభావాలను కాపాడాలి**

**- ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**

సఫిల్ గూడ వెలుతురు జనవరి 11:
మల్కాజీగిరి పరిధిలోని సఫిల్ గూడ శ్రీశ్రీశ్రీ విజయదుర్గ కట్టమైసమ్మ ఆలయంలో శనివారం రాత్రి వికృత చేష్టలకు పాల్పడి హిందూదేవాలయాలు,హిందువుల మత ఆచారాలను కించపరిచేలా వ్యవహరించిన ఓ దుండగుడి చర్యలపై బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మండిపడ్డారు. ఆదివారం కట్టమైసమ్మ ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఈఘటనకు నిరసనగా ఆర్ఎస్ఎస్, బిజెవైఎం, బిజెపిలతో పాటు పలు పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు చేపట్టిన ధర్నా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ " కట్టమైసమ్మ దేవాలయంలో జరిగిన సంఘటనపై పోలీసు యంత్రాంగం తూతూమంత్రంగా చర్యలు చేపట్టడం గర్హనీయం..



ఇదిపూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపించారు. " ఒకవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఆయోధ్యలో రామాలయం నిర్మాణం, సోమనాథ్ ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటే మరోవైపు తెలంగాణలో ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతీయడానికే ఒక ప్లాన్ ప్రకారమే ప్రభుత్వ వైపల్యంతో రాష్ట్రంలో పలు దేవాలయాల్లో దుండగులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోయాయని" ఆరోపించారు. గత ఏడాది అక్టోబర్ 12న నాంపల్లిలోని దుర్గామాత గుడి, అక్టోబర్ 14న సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మగుడి, అక్టోబర్ 16న సదాశివపేటలోని గణేషుడి విగ్రహంపై దాడి జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 100 దేవాలయాలకు పైగా దాడులు జరిగాయని , ఇప్పటికైనా ఆలయాల పరిరక్షణపై తక్షణమే ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టమైసమ్మ దేవాలయంలో ఈ ఘటనకు పాల్పడిన దుండగుడ్ని కఠినంగా శిక్షించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని,లేకపోతే హిందూ సమాజం అంతా ఏకమై ఒక్కొక్కరు ధర్మ పరిరక్షణ సైనికుడిగా అవతరించి హిందూ దేవాలయాలను, సంప్రదాయాచారాలను కాపాడుకుంటామని ఆయన హెచ్చరించారు..

# క్రీడలు ఎవరి సొత్తూ కాదు



- ఆటల్లో మంచి నైపుణ్యం ప్రదర్శించాలి
- ఆట ఆడేటప్పుడు రీల్స్ కాదు... రోల్ ముఖ్యం
- స్పోర్ట్స్ లో రికమెండేషన్ లు చెల్లవు
- హన్మకొండ ఖోఖోఇండోర్ స్టేడియం కు కోటిన్నర మంజూరు
- ఖో ఖో ఛాంపియన్ షిప్ సభలో మంత్రి వాకిటి శ్రీహరి.



**హన్మకొండ వెలుతురు జనవరి 11:**
58 వ జాతీయ సీనియర్ ఖో ఖో ఛాంపియన్ షిప్ ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారభించారు. హన్మకొండ జిల్లా ఖాజీపేట రైల్వే స్టేడియంలో ఏర్పాటు చేసిన ఖో ఖో ఛాంపియన్ షిప్ లో మంత్రి మాట్లాడుతూ.... తెలంగాణ ఖోఖో సమాఖ్య అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఛాంపియన్ షిప్ తో దేశం మొత్తం ఖాజీ పేట వైపు చూస్తుందన్నారు. ఇవాల్టి నుండి 15 వ తారీఖు వరకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల తరపున జట్లు పాల్గొనడం తో దేశం మొత్తం ఇక్కడే ఉన్నట్లు ఉందని సంతోషం వ్యక్తం చేశారు. భారతదేశపు పురాతనమైన, వేగవంతమైన క్రీడ 'ఖో–ఖో' అని పేర్కొన్నారు. ఖో ఖో, కబడ్డీ రెండు ఆటలు మట్టి వాసనతో కూడుకొని ఉన్న గ్రామీణ క్రీడలని మంత్రి వ్యాఖ్యానించారు. ఖో–ఖో కేవలం ఒక ఆట మాత్రమే కాదని, ఇది మన సంస్కృతిలో ఒక భాగం అని అన్నారు. ఖో ఖో ఆట శారీరక దృఢత్వంతో పాటు, చురుకుదనం, వ్యూహరచనను నేర్పించే అద్భుతమైన క్రీడ అని అభివర్ణించారు. స్పోర్ట్స్ లో రికమెండేషన్ చెల్లవని, సిఫారసు చేస్తే దేశం నలుమూలల నుండి ఇక్కడి దాకా రారని మంత్రి స్పష్టం చేశారు. క్రీడల్లో రానిస్తే ప్రపంచం మొత్తం మీ వైపు చూస్తుందన్నారు. ఆటలు ఆడేటప్పుడు మనస్సు పెట్టి ఆడండని క్రీడాకారులకు హితవు పలికారు. ఆటలు ఆడేటప్పుడు రీల్స్ కాదు ఆట లో రోల్ ముఖ్యమని అన్నారు. క్రీడలు ఎవరి సొత్తు కాదని మీ టాలెంటే మీకు శ్రీరామ రక్ష అని తెలిపారు గత 10 ఏండ్లలో పాలకులు క్రీడలను నిర్వీర్యం చేశారని మంత్రి మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక గ్రామీణ క్రీడా కారులను అంతర్జాతీయ స్థాయి దాకా తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యం తో స్పోర్ట్స్ పాలసీ ని తీసుకొచిందన్నారు. బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి మైదనాల్లో మౌలిక వసతుల కల్పనకు,కోచ్లకు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ లు కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు. మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హన్మకొండ లో జవహరలాల్ నెహ్రూ ఖోఖో ఇండోర్ స్టేడియంలోఅభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖో ఖో సమాఖ్య జాతీయ అధ్యక్షుడు మిట్టల్, తెలంగాణ రాష్ట్ర ఖో ఖో సమాఖ్య అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, తెలంగాణ ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, గండ్ర సత్యనా రాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు











మల్కాజ్ గిరి సఫిల్ గూడ కట్టమైసమ్మ గుడి వద్ద ముస్లిం వ్యక్తి మల విసర్జన

పట్టుకుని దేహశుద్ధి బీజేపీ, భజరంగ్ దళ్ నాయకులు

బీజేపీ నేత భానుప్రకాశ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న భజరంగ్ దళ్, బీజేవైఎం కార్యకర్తలు

హిందూ ఆలయాలవద్ద కావాలనే కుట్రలు చేస్తూ అపచారానికి పాల్పడుతున్నారంటూ ఆందోళన

హిందూ ఆలయాలను అపవిత్రం చేసేందుకు కుట్ర చేస్తున్నారంటూ ఆగ్రహవ వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాలు

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మల విసర్జన చేసిన వ్యక్తి స్థానికుడు కాదని, రోహింగ్యా అనే అనుమానం వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాలు

కట్టమైసమ్మ ఆలయంవద్ద కొనసాగుతున్న ఆందోళన

కాసేపట్లో సంఘటనా స్థలానికి చేరుకోనున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు

హిందూ ఆలయాలపై నిరంతరం దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని భానుప్రకాశ్ మండిపాటు

హిందూ సంఘాల ఆందోళనతో ఉద్రిక్తం

భారీ ఎత్తున మోహరించిన పోలీసులు

హైదరాబాద్ వెలుతురు జనవరి 11:

## కాలనీ అభివృద్ధే లక్ష్యంగా సాయి కృష్ణ కాలనీ నూతన కార్యవర్గం

**కాప్రా, జనవరి 12 వెలుతురు:**
కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్‌కు చెందిన సాయి కృష్ణ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కాలనీ అభివృద్ధే లక్ష్యంగా కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా భూక్యా శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా శంకర్ గౌడ్, కోశాధికారిగా శ్రీనివాస్ రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కే. మోహన్ రాజు, సంయుక్త కార్యదర్శిగా హంసరావు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శంకర్ రెడ్డి, నవీన్ కుమార్, ఎస్. మురళి, పి.ఎస్. మూర్తి, అగేష్ గౌడ్, అశోక్ గౌడ్, వెంకటేష్ తిరుమల, రవికుమార్, జి. రాజు, ఏ. శ్రీనివాస్, జి. అభిలాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ,సాయి కృష్ణ కాలనీ సమగ్ర అభివృద్ధికి కాలనీవాసుల సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.



## మంచాల గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుట్టిన మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస, ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం
- మంచాల గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఉపసర్పంచ్ పందుల లింగంగౌడ్



**మంచాల వెలుతురు జనవరి 11:**
మంచాల గ్రామంలో మూడవరోజు ప్రత్యేక పారిశు ధ్యవారోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ ఏర్పుల మానస ఉపసర్పంచ్ పందులలింగంగౌడ్ వార్డు సభ్యులతో కలిసి వార్డులో సమస్యలు తెలుసుకుంటూ చిన్న చిన్న సమస్యలు ఉంటే సమస్యలు పరిష్కరించడం గ్రామ వీధిలో ఎక్కడ చెత్త చెదారం ఉన్న క్లీన్ చేయించడం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీన్ చేయించడం గ్రామాల్లో వీధిలైట్లు లేని చోట్ల వీధిలైట్లు వేయించడం వంటి కార్యక్రమాలు శరవేగంగా జరుగు తున్నాయి భాగంగా రాబోవు వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి స మస్యలు రాకుండా గౌరవ ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో గ్రామంలోమొత్తంగా మూడు కొత్త బోర్లు వేయడం జరిగింది సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏ ర్పుల మానస ఉపసర్పంచ్ పందుల లింగం గౌడ్ మాట్లాడుతూఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే సహకారంతోమంచాల గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామంకోసం పనిచేస్తాంఅని అన్నారు ఈ కార్యక్రమంలోమంచాల మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎద్మనరేందర్ రెడ్డి మంచాల సొసైటీ మాజీ డైరెక్టర్ వింజమూరీ ప్రేమకర్ రెడ్డి వార్డు సభ్యులు వింజమూరి వెంకట్ రెడ్డి గ్యార జంగయ్య నీళ్ల పారిజాత కృష్ణ ముదిరాజ్.పుడుతల సాలయ్య మాల్గ శ్రీశైలంఏరుకొండ మహేష్ గడ్డం పారిజాత ఎరుకొం డ రచన దూసరి కల్పన అశ్వాల మాధవి బాలరాజుగ్రామ పెద్దలు నారెడ్డి హరికిషన్ రెడ్డి రావుల శ్రీనివాస్ ఎలమొని యాదయ్య గడ్డం జంగయ్య తది తరులు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ సందర్భంగా ఆరుట్ల గ్రామంలో చిన్నారులకు పతంగులు పంపిణీ

- పతంగులు జాగ్రత్తగా ఎగురవేయాలి ప్రజా సంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ న్యాయవాది మంకు మురళి




**మంచాల వెలుతురు జనవరి 11:**
మంచాల మండలం సంక్రాంతి పండుగ సంబరాల సందర్భంగా ప్రజాసంఘాల అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ న్యాయవాది మంకు మురళి ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగు లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూగ్రామంలో పిల్లలకు పండుగ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు పతంగులు ఎగురవేసి అ ప్పుడు విద్యుత్తు తీగలు లేకుండా విశాలమైనటువంటి ప్రదేశాలలో మాత్రమే ఎదురవేయాలి బిల్లింగ్ ల పైన గాని విద్యుత్ స్తంభాలదగ్గరగాని ఎగరవేయకుండా సంక్రాంతి పండుగను జరుపుకుందాం పాఠశాలలకు సె లవులు వచ్చినందున తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి నిన్న సాయంత్రం బుగ్గతండాలో పతంగులు ఎగురవేస్తుండగా సపవాత్ రవి కూతురు ధనుశ్రీ విద్యుత్ తీగలకు తగిలి పతంగి తీయకపోతే ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కావటంతో కింద పడిపోయి గాయాలయ్యాయి వెంటనే హదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ కుతరలించడంజరిగింది కను క తల్లిదండ్రులారా మన పిల్లలను ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలుచూసుకోవాల్సిన బాధ్యత మన తల్లిదండ్రుల పైన ఉన్నది దీనిపైన ఆరుట్ల గ్రామంలో పిల్లలకు అవేర్నెస్ కల్పిస్తూ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసారు ప్రజాగళం దామర భూపాల్ ఏర్పుల శివ అనంతల నరసింహ త దితరులు పాల్గొన్నారు

## మారుతినగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు...



**మేడిపల్లి వెలుతురు,జనవరి 11:**
సంక్రాంతి పండుగ సందర్భంగా మారుతి నగర్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిదులుగా హాజరై మహిళలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల నిర్వహణకు తగిన ఖర్చులకు కావలసిన వ్యయాన్ని మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవాధ్యక్షులు కసిరెడ్డి నారాయణరెడ్డి,చిప్ప సంపత్,అధ్యక్షులు గూడూరు పాండురంగ రెడ్డి,జనరల్ సెక్రెటరీ ముత్తినేని రాజు,ట్రెజరర్ వంగాల సతీష్,వైస్ ప్రెసిడెంట్ సృజన,డి సంజీవరెడ్డి,అభిలాష్ రెడ్డి,నాగేశ్వరరావు,ఏవి వెంకటేశ్వరరావు,చంద్రమౌళి,సముద్రాల వెంకటేశం, సత్యనారాయణ, సతీష్ రెడ్డి,కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ క్రీడోత్సవాలు

- యువకులు డ్రగ్స్ కు మద్యపానానికి దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడవాలి మంచాల సీఐ ఏ మధు



**మంచాల వెలుతురు జనవరి11:**
మంచాల మండలం సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ఆరుట్ల గ్రామంలో డివైఎఫ ఐ ఎస్ఎఫ్ఐవారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ క్రీడోత్వాలో ముఖ్య అదితిగా పాల్గొని క్రికెట్ ఆడిన మంచా ల పోలీస్ స్టేషన్ సిఐ ఏ,మధు ఎస్ ఐ నాగేశ్వరరావు,ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ యువకులు డ్రగ్స్ కు మద్యపానానికి దూరంగా ఉండాలి అన్నారు యువకులు చెడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడవాలి భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలి ఆటపాటల్లో బాగా రాణించాలిఅని అన్నారు కార్యక్రమంలో వెంకటరమణ కా లనీ వ్యవస్థాపకుడు వెదిరె వెంకటరమణ రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపాల్ సిపిఎం పార్టీ నాయకులు మహమ్మద్ యూ సుఫ్ అలీ మార బుగ్గ రాములు పుల్లగళ్ళ గోపాల్ జోగు శేఖర్ అనిపాటి గణేష్ డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సభ్యులు యువకులుతదితరులు పాల్గొన్నా రు

## వనస్థలిపురం నారాయణ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**వనస్థలిపురం వెలుతురు జనవరి 11:**
వనస్థలిపురం నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు, ప్రత్యేకంగా ఇ చాంప్స్ విభాగంలో నిర్వహించిన ఈ వేడుకల్లో డూడూ బసవన్నలు, ముత్యాల ముగ్గులు సాంప్రదాయ నృత్యాలు రంగవల్లులు ఆటలలో విద్యార్థులు సందడి చేసారు. సంక్రాంతి పండుగ విశిష్ఠలను పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విధ్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కాధ్యక్రమీలో నారాయన పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి. ఏజీఎం హేమంబర్, ఆర్ ఐ రవి ప్రసాద్. ఆర్



## దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షునిగా దయ్యాల మహేష్.**

**- మాజీ మేయర్ అజయ్ యాదవ్ శుభాకాంక్షలు.**



**మేడిపల్లి వెలుతురు,జనవరి 11:**
బోడుప్పల్ సర్కిల్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ 1 అధ్యక్ష ఎన్నిక,13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జెన్న రాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.అధ్యక్షులుగా దయ్యాల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాజు తెలిపారు.ఈ సందర్భంగా దయ్యాల మహేష్..అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.నాపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ,కాలనీవాసులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని అన్నారు.అనంతరం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నుమర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా అజయ్ నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపి,కాలనీ వాసులంతా కలిసిమెలిసి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు ధర్మయ్య,తొంట నరసమ్మ,మాల్ద కృష్ణ,బండ బీరయ్య,జోగు మల్లయ్య,సిద్ధి లింగం,బొమ్మరి మధు,బండ సైదులు,జోగు సుధాకర్,స్థానిక శశి,నకిర్త సోమయ్య,దేవరాజు,అంజయ్య,నత్తి నరసింహ,శ్రీశైలం,బిడికే రవి,జోగు భాస్కర్,మహంకాళి,వాసుర్ యాదగిరి,యాకన్న,బీరప్ప,తుప్పత్తి ఐలయ్య,చిర్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వస్తాకొండూరు గ్రామంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి చేరికలు

**- కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్న చేరిక**



**గుండాల జనవరి 11 (వెలుతురు):**
వస్తాకొండూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల సోమన్నతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వం,కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువవుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం



**గుండాల, జనవరి11 (వెలుతురు):**
గుండాల మండల కేంద్రంలోని వెల్మజాల గ్రామానికి చెందిన గురుకు ప్రశాంత్ (కారోబార్) తండ్రి గురుకు మల్లయ్య ఇటీవల అకాలంగా మృతి చెందడంతో వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు 10వ తరగతి (2006--2007) బ్యాచ్ సభ్యులు ముందుకు వచ్చారు. స్నేహబంధాన్ని చాటుతూ, మానవత్వానికి నిదర్శనంగా 10వ తరగతి బ్యాచ్ సభ్యులు మొత్తం 15,100 రూపాయల ఆర్థిక సహాయాన్ని గురుకు మల్లయ్య కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా బ్యాచ్ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో ఒకరికొకరు అండగా ఉండటమే నిజమైన స్నేహమని తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ తరగతి (2006--2007) బ్యాచ్ సభ్యులు పాల్గొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మాధగోని నరసింహ గౌడ్

**మునుగోడు వెలుతురు జనవరి 11:**
ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాధగోని నరసింహ గౌడ్ అన్న గారికి హృదయపూర్వక శు భాకాంక్షలు గజ్జల ధనమ్మ బాలరాజు గౌడ్ సర్పంచ్ పలివెల




# సంక్రాంతి వేడుకల్లో సంస్కృతి సాంప్రదాయాల ప్రతిబింబం

**- ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్‌లో ప్రజల ఉత్సాహం..**




**కూకట్ పల్లి జనవరి 11 వెలుతురు:**
సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రకాశం నగర్ డివిజన్‌లోని శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో విశాల్ సుధాం ఆధ్వర్యంలో భరత్ నగర్‌లో పోచమ్మ ఆలయం సమీపంలో ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ ఆధ్వర్యంలో బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు సౌజన్యంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. రంగురంగుల ముగ్గులను తిలకించిన అతిథులు మహిళలను అభినందించి, విజేతలకు ప్రత్యేక బహుమతులు, పాల్గొన్న అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీకగా నిలుస్తుందని, మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ముగ్గుల పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి మహిళ తమ ఇంటి ముంగిట వేసే ముగ్గు ద్వారా తమ ప్రత్యేకతను వ్యక్తపరుస్తారని పేర్కొన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ యువ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ గణేశ్ ఆలయం సమీపంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి కూడా డా. సత్యం శ్రీరంగం హాజరై పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కైట్ ఫెస్టివల్ ఐక్యతకు, ఆనందానికి మారు పేరని, పతంగులు ఎగరవేసే సమయంలో చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. పండుగను ఎలాంటి ప్రమాదాలు లేకుండా అందరూ ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు టోచర్, నరసింగరావు, బేగంపేట్ రమేష్, వరహాల స్వామి, ఏ-బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాధా, జోజమ్మ, జాన్ దేవదానం, సుర్జీత్ గౌడ్, నరసింహ యాదవ్, సప్పిడి భాస్కర్, ఇష్ట కామేశ్వరి కోలాటం గ్రూప్ అధ్యక్షురాలు కర్నాటి శివలక్ష్మీ, వ్యవస్థాపకులు అరుణ ఉపద్రష్ట, సాయి అలేఖ్య, ఆర్గనైజర్ వరుదు సుజాతతో పాటు భరత్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనవరి 9నుండి 18వరకు జరిగే జీపు జాతలను జయప్రదం చెయ్యండి

**- చింతపల్లి బయ్యన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు**



**నార్కెట్ పల్లి వెలుతురు జనవరి 11:**
ఆదివారం రోజు చెరుకుపెద్దుల గారి అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతూ సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే చీపుజాతలను జయప్రదం చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్స్, వి బి జి రామ్ జీ చట్టం, జాతీయ విత్తన, విద్యుత్ సంస్కరణ బిల్లుల రద్దుకై జరిగే దేశవాప్త ఉద్యమంలో భాగస్వాములు కావాలని కార్మికులకి రైతులకి ప్రజలకి పిలుపునిచ్చారు గత 11 సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్ర హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చింది అని అన్నారు. చివరకు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి బడా పెట్టుబడి దారులకు కట్టబెట్టింది అని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను అమలు విద్యుత్ సంస్కరణ చట్టం విత్తన బిల్లు విబిజీ రామ్ జీ చట్టం భీమా రంగంలోని 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చిందని వారు ఆందోళన చెందారు అణు రంగంలోకి ప్రవేటు కంపెనీలకు అనుమతిస్తూ చట్టం చేయడం దుర్మార్గమని వారన్నారు. వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు,రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు భాగస్వాములై దశలవారీగా జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శన సభకు పెద్ద ఎత్తున కార్మికులు,రైతు,కూలీలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జాల యాదమ్మ,కుమ్మరి శంకర్,దండు రవి ఆమనగంటి ఐలయ్య,బోల్లెద్దు సైదులు, కట్ట రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు

# 57 వయసులోనూ విద్యాభ్యాసం.. 18 పట్టాలు అందుకున్న ఇమ్మడి నాగేష్ ..

**నారాయణపురం వెలుతురు జనవరి 11:**
సంస్థాన్ నారాయణపురం: సొంత ఊర్లోనే ప్రభుత్వ పాఠశాలలో చేరిన నుంచి ఇప్పటివరకు వైవిధ్యమైన కోర్సులతో విద్యాభ్యాసం చేస్తూనే 18 పట్టాలు అందుకున్నారు సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన ఇమ్మడి నాగేష్. 57 ఏళ్ల వయసులో ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి యోగా లో డిప్లమా కోర్సు పూర్తిచేసి పట్టా స్వీకరించారు.

### విద్యా ప్రస్థానం సాగింది ఇలా

స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేశాక మలక్ పేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. మల్లేపల్లి లోని ఐటిఐ లో చేరి "హ్యాండ్ కంపోసింగ్ అండ్ ప్రూఫ్ రీడింగు అనే వృత్తి విద్యను అభ్యసించారు. అది కొనసాగిస్తూనే సాయంకాల కళాశాల భవాన్స్ కాలేజీలో బీకాం పూర్తి చేసి ఏకకాలంలో రెండు పట్టాలు అందుకున్నారు. శ్రామిక విద్యాపీఠ నుంచి స్క్రీన్ ప్రింటింగ్, సెట్విన్ సంస్థ నుంచి రిఫ్రిజిరేటర్ అండ్ ఎయిర్ కండిషన్ వృత్తి విద్యా శిక్షణ పూర్తి పూర్తిచేసుకుని పట్టాలు స్వీకరించారు.

### ఉద్యోగ ప్రయత్నం


ఐటీఐ లో అందుకున్న పట్టాతో రాజ్యసభ సెక్రటేరియట్ కు వెళ్లి 2000లో ప్రూఫ్ రీడర్ ఉద్యోగానికి పోటీ పరీక్ష రాశారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, బ్యాంకులలో, హిందీ ఆఫీసర్ పోస్టులకు పోటీపడ్డారు. ఓవైపు ఉద్యోగ ప్రయత్నం చేస్తూనే మరిన్ని కోర్సులు చదివి తన అర్హతలు పెంచుకొని పట్టాలు అందుకున్నారు.

### భాషా కోర్సుల్లో పట్టాలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హిందీ, సంస్కృతం, ఇంగ్లీష్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టాలు పొందారు. సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ నుంచి హిందీలో డిప్లమా, హెచ్పిఎస్ నుంచి విద్వాన్, న్యూఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ నుంచి ప్రవేశ్ పట్టాలను సాధించారు. వైద్యంపై ఆసక్తితో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుంచి ఓషధి వక్షశాస్త్రంలో పీజీ డిప్లొమా చేశారు. కరోనా సమయంలో అందరూ ఇళ్లల్లో కూర్చుంటే ఇతను మాత్రం నోయిడాలోని ఎన్ఐఓఎస్ నుంచి హెూమియో వైద్యంలో సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేశారు. కుటుంబ పోషణ కోసం వివిధ దినపత్రికల్లో అనువాదకుడిగా, బండ్లగూడ జాగిర్, హిందూపూర్ లోని ప్రైవేటు కళాశాలలో యోగా మాస్టర్ గా, హిందీ పండితుడిగా, ఇబ్రహీంపట్నంలోని కళాశాలలో హిందీ లెక్చరర్ గా, చౌటుప్పల్ లోని కళాశాలలో ఇంగ్లీషు లెక్చరర్ గా ఉద్యోగాలు చేస్తూనే తన చదువును కొనసాగించారు. ఇఫ్లూ నుంచి పీజీ డిప్లమా ఇన్ ట్రాన్స్లేషన్ స్టడీస్, ఐఏఎస్ఈ నుంచి హెచ్ పి టి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సంస్కృతంలో సీనియర్ డిప్లమా పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నారు. ఇతని అనువాద అర్హతలకు గాను నేషనల్ ట్రాన్స్లేషన్ మిషన్లో సభ్యత్వం లభించింది.

### సేవా కార్యక్రమాలు

సమాజానికి తన వంతు సేవ చేయాలని భావనతో రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తన సొంత ఊరైన సంస్థాన్ నారాయణపురంలో "గ్రామ శ్రీ" కార్యక్రమం లో ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు యువతకు వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరాల నిర్వహణలో వాలంటీర్ గా పనిచేస్తున్నారు. ఒకటి రెండు సర్టిఫికెట్లు సాధించడానికి నానా కష్టాలు పడుతున్న విద్యార్థులకు ఇమ్మడి నాగేష్ సాధించిన 18 సర్టిఫికెట్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. చదువుకు వయసు వద్ద కాదని, జీవిత కాలం విద్యార్థిగా కొనసాగుతూ ఆదర్శంగా నిలవచ్చునని నిరూపించారు ఇతను.




## రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిది చెక్కులు పంపిణి

**- అనంత చంద్రశేఖర్ గౌడ్**



**చండూరు వెలుతురు జనవరి 11:**
ఆదివారం రోజున గౌరవ శాసనసభ్యులు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో ముఖ్యమంత్రి సహయనిధి నుండి 20 మంది లబ్దిదారులకు 6,29,500 వచ్చిన చెక్కులను లబ్దిరులకు గెస్ట్ హౌస్ దగ్గర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ అశీదించడం జరుగుతుంది

లబ్ధిదారుల వివరాలు

1. గుంటి వెంకటేశం తండ్రి చండూరు నారాయన చండూరు 60,000
2. గుంటి వెంకటేశం తండ్రి నారాయణ చండూరు 10,500
3. సాయం రాములు తండ్రి చంద్రయ్య 125,00
4. పేర్ల గురుస్వామి తండ్రి రాములు 18,000
5. పందుల రామకృష్ణ తండ్రి అంజయ్య 29,000
6. పగిలి చంద్రయ్య తండ్రి మల్లయ్య 37,000
7. దొమ్మటి శివాని తండ్రి శ్రీను 15,500
8. మద్దోజు యశోద భర్త లక్ష్మీనారాయణ చారి 28,000
9. దోమల వరలక్ష్మి తండ్రి ధర్మయ్య 19,000
10. సంగేపు ముత్తయ్య తండ్రి వెంకయ్య 29,500
11. మొగుదాల్లా మల్లమ్మ భర్త లింగయ్య 55,000
12. మోగుదాల్ల భవాని గౌడ్ భర్త శేఖర్ 37,000
13. చీదెళ్ల ఆంజనేయులు తండ్రి మట్టయ్య 48,000
14. ఈడుకోజు విజయలక్ష్మి భర్త నాగభూషణ్ చారి 20,000
15. పనస శివరామకృష్ణ తండ్రి అంజయ్య 23,000
16. ఈడ చిన్న నరసింహ తండ్రి లక్ష్మయ్య 30,000
17. సామ సైదిరెడ్డి తండ్రి నర్సిరెడ్డి 17,500
18. సామ సైదిరెడ్డి తండ్రి నర్సిరెడ్డి 60,000
19. సామ సైదిరెడ్డి తండ్రి నర్సిరెడ్డి 20,000
20. చెలిమెళ్ళ మల్లయ్య తండ్రి ఎల్లయ్య 60,000

కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు,కాల్మికొండ జనార్ధన్ , నల్లగశీటి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకోజి బ్రహ్మం కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, భూతరాజు దశరథ, బెల్లకొండ శేఖర్, పన్నాల లింగయ్య, ఇరిగి వెంకటేశం, బొమ్మగోని కిరణ్, దోతీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# సేవామార్గమే అసలైన వారసత్వం





- స్వర్ణభారత్ ట్రస్ట్, ముప్పవరపు ఫౌండేషన్ రూపంలో కుటుంబ సభ్యులు సేవా వారసత్వాన్ని కొనసాగించడం ఆనందంగా ఉంది.
- సంక్రాంతి అచ్చంగా రైతుల పండుగ, నలుగురి సంక్షేమాన్ని కోరే పండుగ
- ప్రకృతి - సంస్కృతి - మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలి
- స్వర్ణభారత్ ట్రస్ట్ (హైదరాబాద్ చాప్టర్)లో సంక్రాంతి సంబరాలు, ముప్పవరపు ఫౌండేషన్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



**హైదరాబాద్, వెలుతురు జనవరి 11, 2026:** సేవా మార్గమే తాను విశ్వసించే అసలైన వారసత్వమని భారతదేశ గౌరవ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. మనకున్న దానిని నలుగురితో పంచుకోవడం భారతీయ సంస్కృతిలో భాగమని, తమ కుటుంబ సభ్యులు ఈ మార్గంలో ముందుకు సాగడం అత్యంత సంతృప్తిని అందించిందన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్, ముచ్చింతల్ (హైదరాబాద్ చాప్టర్)లో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా... వారి సమక్షంలో ముప్పవరపు ఫౌండేషన్ భవనాన్ని ప్రారంభించారు. గౌరవ త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి గార్ల చేతుల మీదుగా ఈ భవన ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త గరికిపాటి నరసింహారావు, ప్రముఖ సినీనటులు బ్రహ్మానందం తదితరులు హాజరయ్యారు.



కార్యక్రమ అనంతరం ట్రస్ట్ ప్రాంగణంలోని సర్దార్ పటేల్ ప్రజామందిరంలో ఆహూతులను ఉద్దేశించి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లో కుటుంబ వారసత్వాన్ని తాను ఇష్టపడనని చెప్పారు. క్యారక్టర్(గుణం), కెపాసిటీ(సామర్థ్యం), క్యాలిబర్(యోగ్యత), కాండక్ట్(నడత) అనే అర్హతలు ఉన్న ఎవరైనా రాజకీయాల్లో రాణించవచ్చని, అయితే సేవను వారసత్వంగా తీసుకోవడం మంచి విషయమని తాను విశ్వసిస్తానని చెప్పారు. సమాజానికి ఏదైనా తిరిగి ఇవ్వాలన్న సంకల్పంతో 25 సంవత్సరాల క్రితం తాను ప్రారంభించిన స్వర్ణభారత్ ట్రస్ట్ ను తన కుమార్తె దీపావెంకట్ విజయవంతంగా నడిపిస్తున్నారని, ఇప్పటివరకు లక్షమందికి నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో ఉచితంగా ట్రస్ట్ ద్వారా శిక్షణ అందించారని, ఇది తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. తన కుమారుడు ముప్పవరపు హర్షవర్ధన్ ముప్పవరపు ఫౌండేషన్ ద్వారా సేవామార్గంలో పయనించడం సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆస్తులను వారసత్వంగా ఇస్తారు. అందులో వారికి ఆనందం లభిస్తుంది. అయితే ఆస్తులు మాత్రమే కాదు మంచితనాన్ని, మానవత్వాన్ని, సమాజం పట్ల బాధ్యతను కూడా వారసత్వంగా అందించాలి. అప్పుడు మహదానందం లభిస్తుంది. పురాతన భారతీయ ధర్మమైన షేర్ అండ్ కేర్ సూత్రాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. మనకున్న దానిని నలుగురితో పంచుకోవడం, నలుగురి సంక్షేమం పట్ల శ్రద్ధ వహించడం మన జీవన విధానంలో భాగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.



సంక్రాంతి పండగ తెలుగు వారి సంస్కృతికి ప్రతీక అని, ఇది ప్రకృతిని గౌరవించే గొప్ప పండగ అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. పండగ అంటే కొత్తబట్టలు, కొత్త ఆలోచనలే గాక పాత అనుభవాలను జ్ఞప్తికి తెచ్చుకుని, భవిష్యత్తును నిర్ణయించుకుని ముందుకు సాగడం అని పేర్కొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు, కళలు, మన ఆచార వ్యవహారాలు, మన ఆనందాన్ని నలుగురితో పంచుకుంటే అసలైన ఆనందం వస్తుందని అన్నారు. ఆ రోజుల్లో వ్యవసాయమే మనకు ఆధారంగా ఉండేది. దాని ద్వారా వచ్చే ఫలసాయం మన అవసరాలకు ఉంచుకోవడమే కాకుండా, మనతో పని చేసిన శ్రామికులకు, అన్ని వృత్తుల వారికి పంచి ఇచ్చి, ఆనందాన్ని పంచే పండుగ సంక్రాంతి. వ్యవసాయంలో రైతులకు సాయంగా శ్రమించే పశువులను కూడా పూజించే సందర్భం ఈ పండగ. కనుమ నాడు పశువులను అలంకరించి పూజించడం మన సంప్రదాయం. అని వెంకయ్యనాయుడు గుర్తు చేశారు.

పెద్దలకు గౌరవాన్ని ఇవ్వాలని, కుటుంబ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. ప్రకృతిలోని ప్రతి జీవితో మన ఆనందాన్ని పంచుకోవాలని అన్నారు. "ప్రకృతిని ప్రేమించాలి – ప్రకృతితో కలిసి జీవించాలి (ాశీజవ ఖఅఇ శ్రీఅజవ షఉష్ట్ర అ్ఫబతీవ), ప్రకృతి, సంస్కృతులు మేలైన భవిష్యత్తును నిర్మిస్తాయి (Nature, Culture together for better future)." అని స్పష్టం చేస్తూ భారతీయ సంస్కృతి పునరుజ్జీవానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని, ఈ సంక్రాంతి నుంచే అందరూ ఈ సంకల్పాన్ని తీసుకోవాలని సూచించారు.

తెలుగు వారి ప్రత్యేకమయిన ఇటువంటి సంస్కృతులను పరిరక్షించుకోవాలంటే తెలుగువారందరూ తప్పనిసరిగా తెలుగులో మాట్లాడుకోవాలన్నారు. మాతృభాషను కాపాడుకునేందుకు ఐదు అంశాల మీద ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని వెంకయ్యనాయుడు సూచించారు. "వీటిలో మొదటిది ప్రాథమిక విద్య మాతృభాషలో అందేలా చూడడం. రెండోది పరిపాలనా భాషగా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడం. మూడోది న్యాయస్థానాల కార్యకలాపాలు సైతం మాతృభాషలోనే సాగాలి. తీర్పులు కూడా అందులోనే ఇవ్వాలి. ఇక నాలుగోది ఉన్నత మరియు సాంకేతిక విద్యలో... స్వదేశీ భాషల వినియోగం క్రమంగా పెరగాలి. అత్యంత ముఖ్యమైనది ఏమిటంటే... ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళలో, తమ కుటుంబ సభ్యులతో మాతృభాషలోనే మాట్లాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి." అని సూచించారు.






రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పాలన వ్యవహారాలను తెలుగులోనే కొనసాగించాలని సూచించారు. అలాగే రాష్ట్రాలు వేరైనా మన మూలం తెలుగేనని, ఏమైనా సమస్యలుంటే కలిసి కూర్చొని పరిష్కరించుకోవాలని సూచించారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న ఆకాంక్షను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యక్తం చేయడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇంకా అభివృద్ధి చెందుతుందని, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చుకుంటుందన్న విశ్వాసం తనకు ఉందని చెప్పారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి గుంటూరు వరకు అంతా కలిసే అమరావతి అని అన్నారు.

ఈ సందర్భంగా సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ స్వరకల్పన చేసి ఆలపించిన వేమన పద్యాల సీడీని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అంతకు ముందు... 6 దశాబ్దాలుగా కోటిన్నర చెట్లను నాటి తన జీవితాన్ని ప్రకృతి పరిరక్షణకు అంకితం చేసిన వనజీవి రామయ్య గారి జీవిత కథను చలనచిత్రంగా తీసుకువస్తున్న నేపథ్యంలో సినిమాలోని ఓ దృశ్యం లో భాగంగా, స్వర్ణభారత్ ట్రస్టులో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో వెంకయ్యనాయుడు సతీమణి ఉషమ్మ, వారి కుమార్తె దీపావెంకట్, కుమారుడు ముప్పవరపు హర్షవర్ధన్, స్వర్ణభారత్ ట్రస్ట్ ఛైర్మన్ కామినేని శ్రీనివాస్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు




**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 11 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో బలమే జీవనం బలహీనతే మరణం. స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా వివిధ మాధ్యమాలలో రావియాకుపై, బాదం ఆకుపై, టేకు ఆకుపై,గ్లాస్ పెయింటింగ్, స్క్రాచింగ్ పద్ధతి ఇలా వినూత్నంగా, వినూత్న చిత్రాలతో స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ వేసిన చిత్రాలు...

**గుండు శివకుమార్**
**లీఫ్ ఆర్టిస్ట్ నారాయణఖేడ్**









# కమలం వైపు.. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు



**నల్గోండ, వెలుతురు జనవరి 11:**
రాబోయే ఎన్నికల వరకు మరింత బలపడి అధికారంలోకి రావాలని కలలు కంటున్న కమలనాథులు..దక్షిణ తెలంగాణలో పేరున్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని భావిస్తున్నారట. ఇందులో భాగంగా నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఫోకస్ పెట్టిందట బీజేపీ. ఆ ఇద్దరు కూడా గతంలో బీజేపీలో పనిచేసిన ఎమ్మెల్యేలే అంటూ గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయ్.ఉత్తర తెలంగాణలో బీజేపీ స్ట్రాంగ్‌గా ఉంది. నార్త్ తెలంగాణలో మూడు ఎంపీ సీట్లు, ఏడు ఎమ్మెల్యే సీట్లు గెలుచుకున్న కమలనాథులు..గ్రాడ్యుయేషన్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్నారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనూ ఉత్తర తెలంగాణలో గతం కంటే ఎక్కువ స్థానాలే గెలుచుకున్నారు.దక్షిణ తెలంగాణలో ఒకరిద్దరు మినహా.. బీజేపీకి పెద్దగా పట్టున్న లీడర్లు లేరన్న అభిప్రాయం ఉంది. పైగా క్యాడర్ కూడా స్ట్రాంగ్ లేదని భావిస్తున్నారట. ఈ క్రమంలో దక్షిణ తెలంగాణలో కాస్త పేరున్న, ప్రజాబలం ఉన్న లీడర్లను..చేర్చుకుంటే..రాబోయే ఎన్నికల్లో సత్తా చాటొచ్చని ప్లాన్ చేస్తున్నారట. తెలంగాణలో అధికారంలోకి రావాలంటే..దక్షిణ తెలంగాణ జిల్లాలైన నల్లగొండ, మహబూబ్‌నగర్‌లో కూడా బలపడాలని లెక్కలు వేసుకుంటున్నారట కాషాయ నేతలు.ఈ క్రమంలో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఫోకస్ పెట్టారట బీజేపీ లీడర్లు. దక్షిణ తెలంగాణకు చెందిన ఇద్దరు శాసనసభ్యులు..బీజేపీ స్టేట్ లీడర్లతో టచ్‌లో ఉంటున్నారట. నల్లగొండకు చెందిన ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే, పాలమూరుకు చెందిన మరో హస్తం పార్టీ ఎమ్మెల్యే..కొన్ని రోజులుగా వాళ్ల సొంత పార్టీ పెద్దలపై అసంతృప్తిగా ఉన్నారట. అడిగిన పనులు చేసి పెట్టడం లేదని..కోరుకున్న పదవులు ఇవ్వట్లేదని నిరుత్సాహంగా ఉన్నారట.ఈ క్రమంలోనే వాళ్లు అప్పుడప్పుడు సొంత పార్టీపై, సీఎం రేవంత్‌పై అసంతృప్తి గళం వినిపిస్తున్నారట. అలా కాంగ్రెస్ పార్టీలో కంఫర్ట్‌గా లేని ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపైన కన్నేసిన కమలనాథులు తమవైపు తిప్పుకునే పనిలో పడ్డారట.హైదరాబాద్ జంట నగరాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఓ బీజేపీ ఎంపీ.. దక్షిణ తెలంగాణకు చెందిన మరో బీజేపీ మహిళా నాయకురాలు.. ఆ ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు టచ్‌లోకి వెళ్లినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.హస్తం పార్టీలో అసంతృప్తిగా ఉన్న ఆ ఇద్దరు ఎమ్మెల్యేలతో.. తమకు ఉన్న సాన్నిహిత్యం, పరిచయాలతో కమలం గూటికి చేర్చే ప్రయత్నం చేస్తున్నారట. అయితే బీజేపీలోకి ఎవరైనా వస్తే పార్టీ సంప్రదాయం ప్రకారం వారు పార్టీతో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రావాల్సి ఉంటుందని గుర్తు చేస్తున్నారు కొందరు బీజేపీ లీడర్లు.దీంతో సరైన సమయంలో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు సరైన నిర్ణయం తీసుకుంటారన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నది నిజమే అయితే..వాళ్లు కమలం గూటికి రావాలనుకుంటే మాత్రం..రాష్ట్రంలో పొలిటికల్ సినారియో మారిపోవడం ఖాయమన్న చర్చ జరుగుతోంది.

# ఖమ్మం, తాడేపల్లిలో పోస్టర్ల కలకలం

**ఖమ్మం, వెలుతురు జనవరి 11:**



లేటెస్ట్‌గా వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేసిన వ్యాఖ్యలు మరింత ఇంట్రెస్టింగ్‌గా మారాయి. వైసీపీ క్యాడర్..తెలంగాణలో కేసీఆర్ గెలవాలని కోరుకుంటారని.. బీఆర్ఎస్ క్యాడర్ ఏపీలో జగన్ అధికారంలోకి రావాలని కోరుకుంటారని చెప్పారు. దీనికి ఆయన ఒక ఈక్వేషన్ కూడా చెప్పి చర్చకు దారి తీశారు. అదే దుష్మన్ కా దుష్మన్ అప్నా దోస్త్ అనే పాయింట్ తప్ప..వేరే కారణాలు ఏమి ఉండవంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజానికి తెలంగాణలో రేవంత్ సీఎం అయినప్పుడు కాంగ్రెస్ ర్యాలీల్లో ..రేవంత్ ఇంటి దగ్గర టీడీపీ జెండాలు కనిపించాయి. మరోవైపు జగన్ పర్యటనల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు కనిపించడం కూడా పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.లేటెస్ట్‌గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో..వైసీపీ జెండాలు కనిపించాయి. కేటీఆర్ ర్యాలీలో వైసీపీ ఫ్లాగ్స్‌తో, జగన్ నినాదాలతో సందడి చేశారు ఫ్యాన్ పార్టీ అభిమానులు. ఖమ్మం జిల్లాలో వైసీపీకి పట్టుంది. టీడీపీకి కూడా క్యాస్ట్ ఈక్వేషన్స్ పరంగా మంచి బలమే ఉంది. ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఇటు కాంగ్రెస్‌లో కీలకంగా ఉన్న నేతలు..అటు బీఆర్ఎస్‌లో కీలకంగా ఉన్న నేతలు వైసీపీ, టీడీపీ నుంచి వచ్చిన వారే. 2014లో ఖమ్మంలో మూడు ఎమ్మెల్యేలు సహా, ఒక ఎంపీ సీటును గెలుచుకుంది వైసీపీ. టీడీపీ కూడా ఖమ్మంలో ఒక సీటును, 2018లో రెండు సీట్లను గెలుచుకుంది. సీట్ల పరంగానే కాదు..వైసీపీ, టీడీపీ అభిమానులు కూడా ఖమ్మం జిల్లాలో డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉన్నారు.అయితే రేవంత్ ఆల్రెడీ చంద్రబాబుతో కలిసి పని చేసిన నేతగా..వాళ్లిద్దరూ ఒక్కటే అన్న భావనతో..గత ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ క్యాడర్ ఔట్‌రైట్‌గా కాంగ్రెస్‌కు సపోర్ట్ చేసిందన్న ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్న వేళ కేటీఆర్ ఖమ్మం పర్యటనలో వైసీపీ ఫ్లాగ్స్ కనిపించడం చర్చకు దారితీస్తోంది. ఖమ్మంలో వైసీపీ క్యాడర్, జగన్ అభిమానులు బీఆర్ఎస్ వెంట మద్దతుగా నిలిస్తే..పోటీ మరోలా ఉంటుందన్న అంచనాలున్నాయి.అటు ఏపీ మాజీ సీఎం జగన్ కార్యక్రమాల ఫ్లెక్సీల్లో కేసీఆర్, కేటీఆర్ ఫోటోలు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో వైఎస్ జగన్ ఫ్లెక్సీలు, వైసీపీ జెండాలు కనిపించడంతో తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో అసలేం జరుగుతోందన్నది హాట్ టాపిక్‌గా మారింది. గతేడాది నవంబర్‌లో వైఎస్ జగన్ హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు వచ్చిన సందర్భంగా అభిమానులు ఆయనకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీబీఐ కోర్టు దగ్గర ఓ అభిమాని ప్రదర్శించిన ఫ్లెక్సీలో జగన్‌తో పాటు కేటీఆర్ ఫోటోను ఉంచారు. జగన్ కోర్టు నుంచి లోటస్ పాండ్ కు వెళ్లే క్రమంలో వైసీపీ జెండాలతో పాటు అక్కడక్కడ బీఆర్ఎస్ జెండాలు కూడా కనిపించాయి.జగన్ పుట్టిన రోజు కూడా ఇదే సీన్ రిపీట్ అయ్యింది. జగన్ బర్త్ డే సందర్భంగా తాడేపల్లిలో కేసీఆర్, కేటీఆర్, జగన్‌తో కూడిన ఫ్లెక్సీ వెలిసింది. అది కూడా రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపింది. ఇక ఇటు తెలంగాణ సీఎం రేవంత్..అటు ఏపీ సీఎం చంద్రబాబు దోస్తీ అనే ప్రచారం ఓవైపు..జగన్, కేసీఆర్ మిత్రులంటూ కాంగ్రెస్ విమర్శలు రెగ్యులర్ అయిపోయాయి. ఇలా తెలంగాణ సెంట్రిక్‌గా టీడీపీ వర్సెస్ వైసీపీ..బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ రాజకీయం?నెక్ట్స్ లెవల్ హీట్‌ను క్రియేట్ చేస్తోంది.

# ఖిజర్ యఫై-4 గోల్డ్ కప్‌లో ఉత్కంఠ భరిత మ్యాచ్‌లు

**- జహీరాబాద్ బాగారెడ్డి మైదానంలో క్రికెట్ పండుగ...**

**- సెమీ ఫైనల్‌కు అస్రర్ సీసీ, క్వార్టర్ ఫైనల్‌కు జోహార్ఫా శేకపూర్ సీసీ...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఆదివారం నాడు నిర్వహించిన ఖిజర్ యఫై-4 గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ మ్యాచ్‌లు క్రీడాభిమానులను ఉత్కంఠకు గురి చేశాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లతో జరుగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ జహీరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తోంది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌కు



ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మండల బీఆర్ఎస్ సర్పంచులు హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఖిజర్ యఫై గోల్డ్ కప్ ద్వారా జహీరాబాద్ వంటి ద్వితీయ శ్రేణి పట్టణం పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోందని పేర్కొన్నారు. దేశం నలుమూలల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను పరిచయం చేస్తూ, స్థానిక యువతలో క్రికెట్‌పై ఆసక్తిని పెంపొందించడంలో ఖిజర్ యఫై నిర్వాహకుల పాత్ర అభినందనీయమని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక వ్యక్తిగత టోర్నీని రూ.7 లక్షల విన్నర్, రూ.4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో నిర్వహించడం విశేషమని ముఖ్య అతిథులు తెలిపారు. ఈ టోర్నీ ద్వారా ఇక్కడి నుంచి ప్రతిభావంతులైన ఆటగాళ్లను రంజీ, జోనల్ స్థాయి పోటీలకు ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నిర్వాహకులు ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు.

**సెమీ ఫైనల్ కు అర్హత సాధించిన అస్రర్ సీసీ ఔరంగాబాద్ జట్టు:**
టోర్నీలో భాగంగా జరిగిన మొదటి మ్యాచ్‌లో అస్రర్ సీసీ ఔరంగాబాద్, నాయిమ్ ఎలెవన్ నిజామాబాద్ సీసీ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు సాగింది. టాస్ గెలిచిన అస్రర్ సీసీ బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నిజామాబాద్ సీసీ జట్టు 19.2 ఓవర్లలో 153 పరుగులకే ఆలౌట్ కావడంతో అస్రర్ సీసీ 26 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో 21 పరుగులు చేసి, 3 వికెట్లు సాధించిన హమీద్ రజాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

**క్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించిన జోహార్ఫా శేకపూర్ సీసీ జట్టు:**
రెండవ మ్యాచ్‌లో జోహార్ఫా శేకపూర్ సీసీ, డీసీ ఎలెవన్ ఫరిద్ జట్ల మధ్య జరిగిన పోరు ప్రేక్షకులను అలరించింది. టాస్ గెలిచిన శేకపూర్ సీసీ బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసి భారీ స్కోరు నమోదు చేసింది. 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన డీసీ జట్టు 20 ఓవర్లలో 201 పరుగులకే పరిమితమై, 23 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. దీంతో జోహార్ఫా శేకపూర్ సీసీ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆటగాడికి తట్టు నారాయణ, మొహమ్మద్ చెష్మోద్దీన్ చేతుల మీదుగా రూ.1,000 నగదు బహుమతి మరియు ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహకులు మక్సూద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్ధిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్, మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ అమెర్, మొయిజ్ లష్కరి, అబ్దుల్ మజీద్, అమీర్ రేగుండా, శ్రీనివాస్ ముదిరాజ్, హిరు రాథోడ్ (ఎస్టీ సెల్ అధ్యక్షుడు), మొహమ్మద్ అబ్దుల్ వహీద్, రాకేష్ పబ్బతి తదితరులు పాల్గొన్నారు.

# పదవుల కోసం కాదు సేవే లక్ష్యంగా రాజకీయ ప్రస్థానం



**జహీరాబాద్ వెలుతురు జనవరి 11:**
విద్య, సేవ, ప్రజల పట్ల నిబద్ధతను మేళవించిన యువ నాయకుడిగా ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ జహీరాబాద్ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. 2010లో బీటెక్ పూర్తి చేసిన ఆయన ప్రస్తుతం ఎల్ఎల్బీ చదువుతూ ప్రజాసేవ దిశగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. 2005 నుంచే విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నారు.



2019లో జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డులలో వార్డు అధ్యక్షులు, కమిటీలను విజయవంతంగా ఏర్పాటు చేసి బలమైన సంస్థాగత నిర్మాణానికి పునాది వేశారు. అనంతరం 2020లో ఏఐఎంఐఎం జహీరాబాద్ టౌన్ అధ్యక్ష పదవికి పోటీ చేసి జాయింట్ సెక్రటరీగా ఎన్నికై నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించారు. 2023లో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన, అప్పటి నుంచి పార్టీ బలోపేతంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. కోవిడ్--19 మహమ్మారి సమయంలో ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్ చేసిన సేవలు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించాయి. రేషన్ కిట్ల పంపిణీ, ఆహారం, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, అత్యవసర సహాయం అందిస్తూ పగలు--రాత్రి తేడా లేకుండా సేవలందించారు. అలాగే డెంగ్యూ నివారణ చర్యల్లో భాగంగా స్ప్రే కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా జాబ్ మేళాను సహ -ఆయోజకుడిగా నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీ వార్డు 21 టికెట్ ఆశిస్తున్న ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్:**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్--21 నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను ఆశిస్తున్న ఆయన, టికెట్ లభిస్తే వార్డు అభివృద్ధినే తన ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల మెరుగుదలతో పాటు పేదల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.
రాజకీయాలు పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్న ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్, వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కూడా చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు తానే స్వయంగా జోక్యం చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనను వార్డు వాసులు ప్రశంసిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వార్డు--21 టికెట్ ఇమ్రాన్ అబ్దుల్ గఫ్ఫార్‌కే ఇవ్వాలని స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు గట్టిగా కోరుతున్నట్లు సమాచారం.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**- బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించిన ఖిజర్ యఫై--4 గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు యువతకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులు చస్మా ఉద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ మోహన్ లతో కలిసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను విజేతలకు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో పాల్గొన్న ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ఖిజర్ యఫై గోల్డ్ కప్ వంటి టోర్నీలు జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి పట్టణానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువస్తున్నాయని అన్నారు. దేశం నలుమూలల నుంచి క్రీడాకారులు ఇక్కడికి రావడం గర్వకారణమని, దీనివల్ల స్థానిక యువతలో క్రికెట్‌పై మరింత ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యక్తిగతంగా ముందుకు వచ్చి 7 లక్షల రూపాయల విజేత బహుమతి, 4 లక్షల రూపాయల రన్నర్ బహుమతితో భారీ స్థాయిలో టోర్నీ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ టోర్నీ ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లు రంజీ, జోనల్ స్థాయి పోటీలకు చేరుకునే అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.